# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 19 జూన్, 2025 | పేజీలు : 08


## మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు



133.8 కిలోల గంజాయి దగ్ధం
కరీంనగర్ సిపి గౌసం ఆలం ఐపిఎస్

వివరాలు మెయిన్‌లో...

## ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలుచేయాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ప్రోయాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్ప గుచ్ఛ లను అందజేసి స్వాగతం పలికారు.ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని,తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని,ప్రోయాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని,ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని తెలిపారు. పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ,పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మ ణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :**జిల్లా లో వర్షాలు,వరదల వల్ల ప్రజలు ప్రాణాలు,ఆస్తులు కోల్పోకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె ఫ్లడ్ మాన్యువల్‌పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విపత్తుల నిర్వహణ కేవలం స్పందనకే పరిమితం కాకుండా ప్రమాద నివారణ,తీవ్రత తగ్గింపు,పునరావాసం,పునర్నిర్మాణం దశల్లో ముందస్తుగా ప్రణాళికలు ఉండాలని సూచించారు.వర్షాకాలానికి ముందు నదులు,వాగులు,కుంటలలో నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేయాలని,పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలని,పాడైన రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని సూచించారు.రిజర్వాయర్ల గేట్ల నిర్వహణలో అప్పమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.కడెం,స్వర్ణ,గడ్డెన్న ప్రాజెక్టులు,గోదావరి పరివాహక గ్రామాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలనీ సూచించారు.నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నీటిమట్టాలను నిరంతరం గమనిస్తూ దిగువ గ్రామాలకు సమాచారం అందించాలని,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ చెప్పారు.అలానే మత్స్య కారులు,విద్యుత్ శాఖ,మీడియాకు సమగ్ర సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న బ్రిడ్జిలు,రహదారులను గుర్తించి వెంటనే మరమతులు చేపట్టాలని సూచించారు.వైద్య,ఆరోగ్య శాఖ వైద్యులు,సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని అన్నారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్ని ఆదేశించారు. పశువులను భారీ వర్షాల సమయంలో మేతకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ,పోలీస్,ఫైర్,విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మండలాల వారీగా వరద ప్రభావిత ప్రాంతాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్‌కుమార్,ఎఎస్‌పిఉపేంద్రరెడ్డి,ఆర్‌డిఒరత్నాకళ్యాణి,రెవెన్యూ,విద్యుత్,ఫైర్,ఇంజనీరింగ్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం...

### కార్పొరేషన్ చైర్మన్ కాసుల

**ప్రజాపక్షం/బాన్సువాడ:**ప్రతి ఒక్కరి వ్యక్తి జీవితంలో యోగ భాగమైనట్లయితే వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బాన్సువాడ ఆయుష్ విభాగం యోగాచార్య వట్లం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా ర్యాలీలో కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నడక వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, యోగా శారీరకంగా మానసికంగా ఎంతో దృఢత్వానికి యోగ సాధనంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్మన్ జంగం గంగాధర్, రఘువీర్ గురూజీ, పట్టణ బిజెపి అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, ఉదయ్, యోగ సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సమర్థవంతంగా అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సరిగ్గా పనిచేస్తే అంగన్వాడి కేంద్రాలకు ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్వైజర్లు నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు.

వివరాలు మెయిన్‌లో...

# ఘనంగా పెద్దమ్మ బోనాల వేడుక

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ పరిధిలోని పూసాల లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల వేడుకను బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి పాలు బెల్లం శాఖతో బోనం వండుకొని శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మ వారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,కార్యదర్శి కంకణాల సతీష్, మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్



గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీ నారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్థేం రవి, సిద్ధ తిరుపతి, గుర్రాల కిరణ్, ఉస్తేం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/చొప్పదండి:** ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు కృతజ్ఞత తెలుపుతూ చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఒల్లాల కృష్ణహరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, గాజంగి రాములు, కట్టెకోల తార, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, కడారి శంకర్, మావురపు రాములు, బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షుడు గన్ను సంజీవరెడ్డి నాయకులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** డ్రగ్స్, సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇల్లందకుంట ఎఎస్ఐ మల్లయ్య, కానిస్టేబుల్ శివాజీలు వివరించారు. బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలైన గంజాయి, సిగరెట్, మత్తుపదార్థాలు, చెడు అలవాట్లు, వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి మార్గంలో ఉంటూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే సన్మార్గంలో ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, కె.సత్యం, ఎం.సమ్మిరెడ్డి, కె.శంకర్, సిహెచ్.రామకృష్ణ, జి.అన్నపూర్ణ, ఎ.సురేష్, జె.రాధిక రాణి, పరమేశ్వర్ పాల్గొన్నారు.




# బ్రిడ్జి నిర్మాణం కోసం బిజెపి నాయకుల ధర్నా



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం లక్ష్మీ దేవి పల్లి గ్రామంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్మి దేవిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ప్రతి యేటా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వినుకొండ నరసింహారెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, సత్యనారాయణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/గంగాధర:** తీవ్రమైన కడుపు, మోకాళ్ల నొప్పి భరించలేక వృద్ధుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొండయ్యపల్లి గ్రామానికి చెందిన రేండ్ల రామస్వామి (74) ఈనెల 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ 17న మరణించాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీకృష్ణ తెలిపారు.

## మడిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికై బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులో మొత్తం 341 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ రమేష్, సర్వేయర్ మనోజ్‌రావు రైతులు పాల్గొన్నారు.

## కేశవపట్నం ఎస్ఐగా శేఖర్‌రెడ్డి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్సైగా శేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంటలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన శేఖర్ రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా కేశవపట్నం ఎస్ఐగా బుదవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కొత్తపల్లి రవి బదిలీపై కరీంనగర్ విఆర్‌కు వెళ్లారు.

## ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో నోట్‌బుక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రాములు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ 2025 26 విద్యాసంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలకు ఒకటి, రెండు తరగతులకు 3 పుస్తకాలకు (తెలుగు, ఇంగ్లీష్, గణితం) మూడు నోట్ బుక్కులు, 3,4,5 తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం పుస్తకాలతో పాటు నాలుగు నోట్ బుక్కులు ప్రభుత్వం ఉచితంగా అందజేసారు. ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్, నోట్ బుక్స్, నాణ్యమైన విద్య అందిస్తుందని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుల కె.గోపి , ఉపాధ్యాయులు బి.వరలక్ష్మి , ఎస్.సంపత్, జె.వీరస్వామి, పి.సతీష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ప్రమాదకరం

గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ



**ప్రజాపక్షం/గంగాధర:** డ్రగ్స్, సైబర్‌నేరాల పట్ల విధ్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విధ్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై సైబర్ నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో విధ్యార్థులకు వివరించారు. ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం మండల స్థాయిలో విద్యార్థులకు బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఇల్లందకుంట మండల విధ్యాధికారి రాములు నాయక్ తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన విధ్యార్థులకు జిల్లాస్థాయిలో జూన్ 23 నుంచి 26 వరకు పోటీలు నిర్వహిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన విధ్యార్థులకు రాష్ట్రస్థాయిలో జులై 1 నుంచి 5 వరకు విధ్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 60 మంది బాలికలకు, 60 మంది బాలురకు అడ్మిషన్ అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్, సంపత్, సిరిసేడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భూసమస్యలు తహసీల్దార్ పరిష్కరించే దిశగా గెజిట్ ఇవ్వాలి

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి ఆర్ఓఆర్ చట్టంతో పేద బీద వ్యవసాయ కుటుంబాల భూ బాధితుల సమస్యలు పరిష్కారానికి దారి చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఒక చరిత్ర అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం కొనియాడారు .బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే అమాయకమైన పేద బీద రైతులను పైరవీ కారులు మోసం చేయకుండా వారి పనులను స్థానిక తహసిల్దార్ పర్యవేక్షణలో భూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాన్నారు .ఆర్డీవో జిల్లా కలెక్టర్ పరిధిలోకి పోతే రైతు సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు లేవు సంవత్సరాల తరబడి రైతులు కష్టపడవలసి వస్తుంది కాబట్టి రైతు సమస్యలను స్థానిక తహసిల్దార్ పరిష్కరించే విధంగా అధికారం ఇవ్వాలని కోరారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వలన భూ సమస్య దారులు వృద్ధులై మరణిస్తున్నారే తప్ప భూమి వలన లాభపడింది లేదు. కోర్టులలో కొట్టుమిట్టాడుతున్న కేసులను 90 రోజులలో పరిష్కారం అయ్యేలా భూ సమస్యలను ఆర్డిఓ పరిధిలోకి తీసుకురావడానికి ప్రత్యేకమైన జీవో విడుదల చేసి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సీఎంను కోరారు . కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం ,మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగుడపు తిరుపతి ,కాళ్ల రాజయ్య ముదిరాజ్ ,దాసరి నర్సయ్య ముదిరాజ్,దాసరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు .

# వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

## భయాందోళనలో ధర్మారం గ్రామస్తులు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** ధర్మారంలో దొంగలు బీభత్సం సృష్టించారు. మండలంలోని ధర్మారం (గద్దలపల్లి) గ్రామంలో కందుకూరి లక్ష్మి బాయ్ (60) ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి బుధవారం తెల్లవారుజామున దొంగలు ఆమె మెడలో నుంచి రెండు తులాలన్నారా బంగారాన్ని దొంగలు లాక్కొని పారిపోయారు. ఈ సంఘటనతో గద్దలపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మంథని పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కలెక్టర్‌గా ఏడాదిపూర్తి

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ప్రతినిధులు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్‌ఝా పదవీ భాద్యతలు చేపట్టి ఏడాదికాలం గడుస్తున్నందున కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ సబేరబేగం, గౌస్, సద్ది లక్ష్మారెడ్డి, దొమ్మాటి నర్సయ్య, రాంరెడ్డి, షకీల్, మెండె శ్రీనివాస్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రతి విద్యార్థి తల్లితండ్రులకు తడి పొడి చెత్తపై అవగాహన

## మున్సిపల్ కమిషనర్ వెంకటేష్




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ బుధవారం 9వ వార్డులోని చీకురాయి రోడ్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ యందు విద్యార్థులకు తడి పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం




**ప్రజాపక్షం/ముత్తారం:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మండల విద్యాధికారి హరిప్రసాద్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చిన్నారులకు ఆయన ప్రధానోపాధ్యాయురాలు స్వరూపతో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తల్లి దండ్రులు అధిక వ్యయప్రయాసలకు వెళ్లకుండా ఉచిత విద్య కోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, నారాయణరావు, మాధవి, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే యోగా మంచి పరిష్కార మార్గమని పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజల సహకరంతో పర్యావరణాన్ని కాపాడాలని కోరారు

# దారి మైసమ్మకు మొక్కులు చెల్లింపు



**ప్రజాపక్షం/ముత్తారం :** దారి మైసమ్మ తల్లి చల్లంగా చూడమ్మా అంటూ.. ముత్తారం మండలంలోని ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం దారి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న దారి మైసమ్మ తల్లికి ఆటో యూనియన్ అధ్యక్షుల తోపాటు యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మేకలు బలిచ్చారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జూన్ నెల మాసంలో దారి మైసమ్మ తల్లికి వాహనదారులందరూ ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా ఉండాలంటూ పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. కా ర్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయుల బృందాన్ని మండల విద్యాధికారి హరిప్రసాద్ అభినందించారు. బుధవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి హరిప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచినందుకుగాను ఉపాధ్యాయులను అభినందిస్తూ, పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యునిఫామ్స్ నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.స్వరూప, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, ఉపాధ్యాములు సునీల్ రెడ్డి,మాధవి, లక్ష్మ ణ్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ టీచర్‌పై దాడి

**ప్రజాపక్షం/మల్యాల :** మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్‌పై దాడిచేసిన వ్యక్తిపై మల్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం మల్యాల మండలం రాంపూర్ గ్రామానికీ చెందిన బద్దం లక్ష్మి అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన ఏలేటి ఆదర్శ గతంలో చాలాసార్లు బద్దం లక్ష్మి తో గొడవపడ్డాడు. మంగళవారం మధ్యాహ్నం బద్దం లక్ష్మి తన అంగన్వాడీ సెంటర్లో ఉండగా అదర్శ స్క్రూ డ్రైవరుతో దాడి చేయగా, తీవ్రగాయాలవడంతో వెంటనే హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలందరికీ న్యాయం





## ఎఎంసి చైర్మన్ భీమ సంతోష్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా సొంతింటి కళను నెరవేరుతుందని ఎఎంసి చైర్మన్ బీమా సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లన్నపేట, వెంగళాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బలభక్తుల కిషన్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొండ్రా గంగారెడ్డి , చెర్ల గంగయ్య ,బొంకంటి తిరుపతి ,రంగు మహేష్ పాల్గొన్నారు.

**జగిత్యాలటౌన్:** ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరయిన లబ్దిదారులు బుగ్గారంలో ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బుగ్గారం పంచాయితీ సెక్రటరీ అక్బర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జంగ శ్రీనివాస్, పోనకంటి కైలాసం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెల్కల కాంతయ్య మంగళవారం మృతిచెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం వెంట పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు.

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు మూడు రోజులుగా నిరంతరం కొనసాగిస్తున్నారు. విస్తరణ పనులు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పటివరకు 150 మందికి కలెక్టర్ చెక్కులను అందించడం జరిగింది అని మిగతా బాధితులు కూడా చెక్కులు తీసుకోవడానికి సుముఖంగా ఉన్నట్లు ఆర్డిఓ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, విస్తరణ పనులు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ కొనసాగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగీ తెలిపారు.

# శ్రీరామ కోటి స్థూపం శిలాఫలకంలో తప్పులు




**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయనికి ఈశాన్యం దిక్కున రామ కోటి స్థూపానికి అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శంకుస్థాపన చేసి రామ కోటి స్థూపాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తయిన తరువాత అధికారులు వేయించిన శిలా పలకంలో తప్పులు ఉన్నాయని స్థానికులు అభ్యంతరం తెలిపారు. మల్యాల మండలం స్థానంలో కొడిమ్యాల అని శిలాఫలకం పై తప్పుగా చెక్కించారు. విషయం తెలుసుకున్న మండల బిజెపి మాజీ అధ్యక్షుడు నేరెల్ల శ్రావణ్ ఆలయ ఈవో దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తన సిబ్బందితో శిలాఫలకం కనిపించకుండా తెల్ల కాగితం అంటించారు.

# మహిళ;శిశు సంక్షేమ ఆధ్వర్యంలో పాప దత్తత

### పిల్లలను బాగా చదివించాలి
### అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహం నుంచి బుధవారం ఒక పాపను తమిళనాడు రాష్ట్రానికి చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారికంగా వారికి పాపను దత్తత ఇచ్చారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పాపను దత్తన ఇచ్చారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాపను బాగా చదివించాలని కోరారు. ఇష్టమైన రంగంలో ప్రోత్సాహం అందించాలన్నారు. పాప భవిష్యత్‌కు బాటవేసే పూర్తి బాధ్యత మీదే అన్నారు. జిల్లాలో పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలంటే సిద్దిపేట గల శిశు గృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తద్వారా ఏలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవన్నారు. అక్రమంగా పిల్లలను దత్తత తీసుకుంటే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మికాంత్‌రెడ్డి, బాలరక్ష భవన్ కోఆర్డీనేటర్ మమత. జిల్లా బాలపరిరక్షణ అధికారి రాజు, రమేశ్, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లి విద్యుత్‌శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి .గతంలో ఉన్న బిఎస్ ఎన్ ఎల్ నంబర్ల స్థానంలో టీజీ ఎన్ పి డీసీఎల్ యాజమాన్యం ఎయిర్ టెల్ ఫోన్ నంబర్లు కేటాయించింది . కొత్తగా కేటాయించిన ఫోన్ నంబర్లు ఇలా ఉన్నాయి .పి. వరుణ్ కుమార్ ఏ డి ఈ( గొల్లపల్లి )8712486290, కె. రాకేష్ కుమార్ ఏ ఈ (గొల్లపల్లి) 8712486307,కె .రాకేష్ కుమార్ ఏఈ ఈ (చిల్వాకోడూర్)8333923884గొల్లపల్లి సబ్ స్టేషన్ 8712486311,మల్లన్న పేట సబ్ స్టేషన్ 8712486284,చిల్వా కోడూర్ సబ్ స్టేషన్ 8712486310,చందోలి సబ్ స్టేషన్ 8332808363, శెకల్ల సబ్ స్టేషన్ 8712486197,వి దుబ్బరాజం లైన్ ఇన్స్పెక్టర్ గొల్లపల్లి 8712486297,ఎస్ ఏడుకొండలు లైన్ ఇన్స్పెక్టర్ తిరుమలాపూర్ 8712486302,ఏ గంగారాం నాయక్ లైన్మెన్ గొల్లపల్లి 8712486274,ఏదునూరి చంద్రశేఖర్ లైన్ మెన్ రాఘవపట్నం 8712486279,ఎం రాజయ్య లైన్ ఇన్స్పెక్టర్ చిల్వా కోడూర్ 8712486302,ఎండి అఫ్జల్ లైన్ ఇన్స్పెక్టర్ శెకల్ల 8712486233,ఆర్ శ్రీధర్ లైన్మెన్ వెనుగుమట్ల 8712486283 ఈ నెంబర్లు ప్రజలు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదుర్కొన్న ఆయా గ్రామాల సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## వరి సాగులో విత్తన ఎంపిక కీలకం : ఎఒ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** వరి సాగులో విత్తన ఎంపిక కీలకంగా ఉంటుందని మం డల వ్యవసాయశాఖ అధికారి శ్రీనాథ్ అన్నారు.బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో నారుమడిని పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు రైతులకు పలు సూచనలు తెలియజేవారు. నేల స్వభావాన్ని బట్టి విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా అదిగుబడి పొందవచ్చన్నారు. వాకాలంలో నారుమడి తయా రు చేసుకోవడం విత్తన శుద్ది తెగులు నివారణ వంటివి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వినిల,రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి

### బేగంపేటలో గ్రామస్తుల నిరసన



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రం నుండి బేగంపేట గ్రామానికి అసంపూర్తిగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులను తక్షనమే పూర్తిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను అసంపూర్తిగా కంకర పోసి వదిలివేయడంతో రోడ్డు పక్కన ఉన్న ఇళ్ళలోకి దుమ్ము ధూళి చేరడమే కాకుండా ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం నుండి వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి ప్రయాణించాలంటే వాహన దారులు నరకయాతనగా ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పక్షం రోజుల్లో అసంపూర్తిగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, ఎల శేఖర్ బాబు, నరేష్, సంపత్, రవి, కనకయ్య పాల్గొన్నారు.

## పట్టణంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టనంలో లో వోల్టేజి సమస్యతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నూతన విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవతో నూతన విద్యుత్ స్థంభాల ఏర్పాటు కోసం రూ. 23లక్షలు మంజూరు చేయడం జరిగింది. పట్టణంలో 3వ, వార్డులో బుధవారం నూతన స్థంభాలను ప్రారంభించారు. అదే విధంగా 15 వార్డులో ఎక్కడైతే విద్యుత్ స్థంభాల సమస్యలున్నాయో గుర్తించి సమస్యలు తీరుస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మ ణ్, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## కార్మికశాఖ మంత్రిని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు,గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్‌వెంకటస్వామిని సచివాలయంలో తన చాంబర్‌లో మంత్రిగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా గ్రంధాల చైర్మెన్ కేడలం లింగమూర్తి మంత్రి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. మంత్రిని కలిసిన వారిలో హుస్నాబాద్ కాంగ్రేస్ నాయకులు చిత్తారి రవిందర్, ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, మరియు మైదం శెట్టి మనోజ్ తదితరులు ఉన్నారు.



**సిద్దిపేట అర్బన్ :** ఉమ్మిడి మెదక్ జిల్లా ఇంచార్జీ గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా భాధ్యతలు చేపట్టిన సంధర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం సచివాలయంలో మరాంమదపూర్వకంగా కిలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ హైమావతిని కలిసిన సిపి అనురాధ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ హైమావతిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందచేశారు. జిల్లా శాంతిభద్రతల సమస్యలపై ఇరువురు చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ది పనులు, భూభారతి సదస్సులు తదితర అంశాలపై చర్చించారు. సిపి వెంట అడిషనల్ డిసిపి అడ్మిన్ సుభాష్‌చంద్రబోస్. ఏసిపి రవీందర్‌రెడ్డిలు సైతం కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం /ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్కెనపల్లి సునీల్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వృద్దాప్యంలోని తల్లిదండ్రులను, భార్యాపిల్లలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సునీల్ ఆకస్మిక మరణం వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలిచివేసిందని తెలిపారు. నిత్యం తన వెన్నంటే ఉండి పార్టీ పరంగా అన్ని తానై చూసుకునే సునీల్ మరణం చాలా బాధగా ఉందని మాజీ మంత్రి పేర్కొన్నారు. సునీల్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని తెలిపారు.

## స్వగ్రామం చేరుకున్న యువకుడి మృతదేహం



**ప్రజాపక్షం /ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన సిద్దార్థ (20) దుబాయిలో గుండెపోటుతో వారం రోజుల క్రితం మరణించగా బుధవారం మృతదేహం స్వగ్రామం చేరుకుంది. ధర్మపురి పట్టణానికి చెందిన సిద్ధార్థ తండ్రి పెద్దన్న మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ పోషణ కోసం చదువును మధ్యలోనే ఆపివేసి ఏసి టెక్నిషియన్ పనులు నేర్చుకున్నాడు. దుబాయిలో ఉన్న బంధువులు వీసా పంపగా రెండు నెలల క్రితం సిద్దార్థ అక్కడికి వెళ్లాడు. కాగా గత బుధవారం ఓ బిల్డింగ్‌లో ఏసి పనులు చేస్తు సిద్దార్థ ఒక్కసారిగా కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. దుబాయిలోని బంధువులు సిద్దార్థ ఆకస్మిక మరణం విషయం ఇక్కడి కుటుంబ సభ్యులకు తెలపడంతో ఒక్కసారిగా కుప్పకూలారు. కుటుంబ బాధ్యతలతో చిన్న వయస్సులోనే ఎడారి దేశం వెళ్లి అనుకోని విధంగా మృతి చెందడంతో కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి తల్లి, చెల్లెలు ఉన్నారు. అశ్రునయనాల మధ్య బుధవారం సాయంత్రం మృతుడు సిద్దార్థ అంత్యక్రియలు పూర్తయ్యాయి.



## కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**నూతనంగా పదవి బాధ్యతలు చెపట్టిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డిని భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యలయంలో మరాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్‌కృష్ణరెడ్డిని పుష్పగుచ్చంతో సన్మానించారు.

## బోరుబావికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**మండలంలోని బాబానగర జిపి పరిధి తాళ్ళకుంట తండాలో డిఎంఎఫ్‌టి ద్వారా మంజూరైన 3లక్షల నిధులతో బుధవారం నాడు ఎంపిడివో సంతోష్ కుమార్ బోరుబావి కోరకు భూమిపూజ చేశారు.ఈ నిధులతో బోరుబావి,మోటర్, పైప్‌లైన్‌లను సమకూర్చడం జరుగుతుందన్నారు.అనంతరం అక్కడే నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఆయన వెంట జిపి సిబ్బంది తదితరలు ఉన్నారు.

## ఐటిఐలో మొదటి విడత అడ్మిషన్ నోటిఫికేషన్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**కమ్మర్‌పల్లి మండంలోని బషీరబాద్ ప్రభుత్వ ఐటిఐలో మొదటి విడత అడ్మిషన్ నోటిఫికేషన్ విడుల అయ్యినట్లు కళశాల ప్రిన్సిపల్ కోటిరెడ్డి తెలిపారు.202526 సంవత్సరానికి గాను ఎలక్ట్రీషియన్,ఫిట్టర్, వెల్డర్,కోపా,డ్రెస్ మేకింగ్ అధునాతన కో ర్సుఐన అడ్వాన్స్‌టెక్నాలజి సెంటర్ ట్రెడ్స్‌ల లో అడ్మిషన్‌లను ఆహ్వానిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి విడత అడ్మిషన్‌లు ఈ నెల 2 నుండి 21 తేది వరకు జరగనున్నట్లు ప్రిన్సిపల తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్లో ధరఖాస్తు చెసుకోవాలన్నారు.16సం, దాటిన వారు అర్హులని అన్నారు.

## మద్దుల్ ఆలయం వద్ద రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ధర్పల్లి మండల శివారులోని మద్దుల్ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం వద్ద రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. సోమవారం, బుధవారం, గురువారం, శుక్రవారం శనివారం ఆలయంలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల చుట్టుపక్కలలోని గ్రామాల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి వ్రతాలు, పూజల కోసం భక్తులు చేస్తుంటారు. బస్సులు వేగంగా వెళుతూ కొంతమంది డ్రైవర్లు ఆపకుండా వెళుతున్నారు. బుధవారం వాడీ గ్రామానికి చెందిన పోతయ్య అనే భక్తుడు పూజలు నిర్వహించటంతో చుట్టాలు బంధువులు అక్కడికి రాక తిరుగు ప్రయాణంలో బస్సులు ఆపకపోవటంతో చాలాసేపు వేచి చూడాల్సి వచ్చిందని కొందరు డ్రైవర్లు వేగంగావెళ్లటంతో పాటు బస్సులు ఆపకుండా వెళ్లారని, ఆపినవేగంగారావటంతోచాలాదూరంలో ఆపుతున్నారని, అక్కడ భక్తుల కోసం రిక్వెస్ట్ స్టాఫ్‌ఏర్పాటుచేయాలనిభక్తులుకోరుతున్నా రు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలలో బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత,మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది ఆలయ చైర్మన్ సింగం బోజగౌడ్ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టిన అనంతరం ప్రతి ఇంటికి ఒక బెడ్రూమ్,హాలు,వంటగది,టాయిలెట్‌తో సహా దాదాపు 100 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మించుకోవడానికి అర్హత కలిగినలబ్ధిదారునికి 5 లక్షలు లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా సింగం భోజగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఎక్కడ కూడా తప్పులు జరగకుండా చూస్తామన్నారు.లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇండ్లు నిర్మి ంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుల్లోజి నర్సయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎటు చూసినా ఇసుక డంపులే

**ప్రజాపక్షం/ భీమ్‌గల్ :**పక్కనే ఇసుక ఉన్న సామాన్యుడికి ఇసుక కావాలంటే అందని ద్రాక్షగా మారింది.కప్పల వాగు ఇసుక మాఫియాకు కాసులు కురిపిస్తుంది.అధికారలు అలసత్వం వారికి కలిసివస్తుంది.కాని సామాన్యుడికి తమ ఇంటి నిర్మాణాల కోరకు ఇసుక కావాలంటే ఇసుక దోరక్క పనులు నిలుపుకోవాల్సిన పరిస్థితి భీమ్‌గల్ పట్టనంలో నెలకోంది.ఇసుక కావాల్సిన వారు ఇసుక మాఫీయా ను కలవాల్సిందే లేదంటే ఇసుక లభ్యత కష్టం.సుక మాఫియా డబుల్ రెట్లకు ఇసుకను అమ్ముతు లక్షలు గడిస్తున్నారు.సామాన్యుడిని నిలువున దోచుకుంటున్నారు.ఈ పరిస్థితి భీమ్‌గల్ పట్టణంలో చోటు చేసుకుంది.ఇసుక అక్రమ రవాణను అడ్డుకుంటున్నామంటు అధికారులు చెబుతున్న రవాణ మాత్రం మూపై ట్రాక్టర్లు మూడు లారీలుగా తాయరైంది.యదేచ్చగా కప్పలవాగు నుండి ఇసుకను తరలించి పట్టణ శివారుల్లో డంపులుగా పోస్తున్నారు.అలాపోసిన ఇసుకను సామాన్యుల అవసరాలను ఆసరగా చెసుకోని డబ్బులు దండుకుంటున్నారు.

ఒకవైపు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తున్నామంటు ప్రభుత్వం చెబుతున్న సామాన్యుడికి మాత్రం ఇసుక కోరత తీవ్రంగా ఉంది.ఒకపైపు ప్రభుత్వం సుక అక్రమ రవాణను అడ్డుకుంటామంటు చెబుతున్న క్రిందిస్థాయిలో ఇది ఆచరనకు నోచుకోవడం లేదు.దీనికి ఉదాహరణే భీమ్‌గల్‌లో ఏటు చూసిన వందల కోద్ది ఇసుక డంపులు కనిపిస్తున్నయి.సంబందిత అధికారలు మాత్రం తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇసుక మాఫియాకు అధికారులు కిందిస్థాయి సిబ్బంది సహకరిస్తున్నారంటు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. సామాన్యులకు తక్కువ రేటుకు ఇసుక లభించెటట్టు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## పట్టణంలో డ్రైనేజీ వ్యవస్తను మరింత మెరుగుపరుస్తాం...

### కార్పొరేషన్ చైర్మన్ కాసుల



**ప్రజాపక్షం / బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా డ్రైనేజీ పూర్తిగా చెత్తా చెదారంతో పేరుకుపోయి డ్రైనేజీ నీరు, వర్షపు నీరు రోడ్లపై చేరడంతో రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు డ్రైనేజీ మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు పట్టణాన్ని అందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెత్తా చెదారాన్ని డ్రైనేజీల్లో పారవేయకుండా చెత్త ఆటోలోనే వేయాలని, వ్యాపారస్తులు సైతం డ్రైనేజీలో చెత్తను వేసినట్లయితే వారికి మునిసిపాలిటి అధికారులు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నార్ల రవీందర్, ఎజాస్, ఉద్దెర హన్మాండ్లు, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

### ఆందోళనలో ప్రజలు



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :**సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతో ప్రజలకు, జంతువులకు ప్రమాదకరంగా మారింది. సిర్పూర్ టి నుండి మహారాష్ట్ర వెళ్లే మార్గంలో స్థానిక సివిల్ కోర్టు ముందున్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. కోర్టు, తహసిల్దార్ కార్యాలయం, జడ్‌పి పాఠశాల, ఈడెన్ గార్డెన్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో వర్షం కురిసిన సమయంలో ఈ ప్రాంతంలో నీరు నిలిచి అనేక సార్లు లారీలు దిగబడిపోయిన సంఘటనలు ఉన్నాయి. విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సరైన రక్షణ కల్పించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదకర పరిస్థితిని నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బలమైన రక్షణ కంచెను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, పిల్లలు, జంతువులు దాని దగ్గరకు వెళ్లకుండా నిరోధించవచ్చుని, అలాగే, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ 'అపాయం' విద్యుత్ షాక్ ప్రమాదం వంటి హెచ్చరిక బోర్డులను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగలకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన మంత్రులను కలిసిన బోథ్ ఇన్‌చార్జ్..



**ప్రజాపక్షం/నేరడిగొండ :**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,బుధవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో నూతన మంతులని జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని మర్యాదపూర్వక కలిసి పూల బోకే శాలువాతో సన్మానించి నియోజకవర్గంలోని సమస్యలను,అభివృద్ధి పనులకై చర్చించడం జరిగిందని అన్నారు.ఆయనతోపాటు పలువురు జిల్లా నాయకులు ఎమ్మెల్సీ దండే విట్టల్,కంది శ్రీనివాసరెడ్డి,డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి,తదితరులు కలిసిన వారిలో ఉన్నారాని తెలిపారు.

## టిఆర్‌టిసి బస్సుఢీ...వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/బైంసా :**బైంసా మండలం దేగాం గ్రామ బస్టాండ్ సమీపంలో టి.ఆర్.టి.సి బస్సు కాలినడకన వెళ్తున్న వ్యక్తిని డీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జరిగింది.స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం వాలెగాం గ్రామానికి చెందిన మంగళి శేఖర్(45) పేర్కొన్నారు.సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహం పోస్టుమార్టం కోసం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో ఎస్‌పిక్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే ఫిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్‌పిఆదేశించారు.షి టీమ్ సిబ్బందితో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది.గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని పెండింగ్ ఫిర్యాదుల పురోగతిని గురించి బైంసా ఎఎస్‌పి అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది.ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్,ఇన్స్పెక్టర్ లు నైలు,గోపినాథ్,మల్లేష్ ,ఎస్ఐలు , మహిళా ఎస్ఐ పెర్సి స్షి టీమ్ సిబ్బంది,క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**మండలంలోని చేంగల్ బైపాస్ రోడ్డు పనులకు బుధవారం నాడు స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనచేశారు.ఈ సందర్భంగా వారు కోబ్బరికాయ కోట్టి పను లను ప్రారంభించారు.వారు మా ట్లాడుతు గత ఇరవై సంవత్స రాల నుండి ఈ రోడ్డు కోరకు స్థానికులు ఎదురు చూస్తున్నారని ఎట్టకెలకు కాంగ్రెస్ పార్టీ ని యోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ చోరవతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవన్,పార్టీ మండల ట్రెజరర్ రాజు, గ్రామశాఖా అధ్యక్షుడు రమేష్,యూత్ అధ్యక్షుడు రవి,నాయకులు , తదితరలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ



**ప్రజాపక్షం/హాజీపూర్ :**హాజీపూర్ మండలంలోని నన్నూర్, గుడిపేట గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లబ్ధిదారులు వెంటనే భూమి పూజ చేసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని, పనుల పురోగతికి అనుగుణంగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఒడ్డె శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారిశెట్టి సంతోష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు రమేష్, అత్తె శ్రీనివాస్, కారుకూరి తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి వాంకిడి యువత వినతి

**ప్రజాపక్షం/వాంకిడి:**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డికి వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాంకిడిలోని యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయనకు వివరించారు. శాశ్వత ఆట స్థలం, గ్రంథాలయ భవనం, చిల్డ్రన్ పార్క్ వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి శివచరణ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ ప్యాక్స్ చైర్మన్ దాదాజీ, సీనియర్ నాయకులు,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన అధికారులు



**ప్రజాపక్షం/లోకేశ్వరం;**కాండ్లీ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల యొక్క ముగ్గు పోయడం జరిగిందని తెలియజేశారు.ఈ సంరద్భంగా అధికారులు,నాయకులు మాట్లాడుతూ గ్రామంలో 39 ఇండ్లు మంజూరు కాగా బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని 100 గజాల నుండి 600 గజాల స్థలంలో నిర్మించడం జరుగుతుందని 5 లక్షల వరకు అమౌంట్ వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఇ దయానంద్,హౌసింగ్ ఎఇ పంచాయతీ సెక్రెటరీ నారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తప్పదోవ పట్టిస్తున్నారు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజాంసాగర్ మండలానికి చెందిన జయప్రదీప్ అనే వ్యక్తి డబ్బులకు ఆశపడి మోసపూరిత ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ శివారులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గతంలోనే కమిటీలు ఏర్పాటు చేశామని, వారి ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక జరిగి విడుతల వారీగా నిర్మాణాలు కొనసాగుతాయని, లబ్ధిదారులు, ప్రజలు ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. 35 సం.ల పాటు తెదేపా,టిఆర్ఎస్, కాంగ్రెస్ అంటూ నిలకడ లేకుండా పార్టీలో ఉండి జనాలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ఆయన మాటలను ఎవరూ నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,తదితరులున్నారు.

## తల్లి గొలుసు దొంగిలించిన కొడుకు...

### చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి పోలీసులు



**ప్రజాపక్షం / మందమర్రి :**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టేషన్ రోడ్‌లో మే 24న జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కన్నతల్లి మెడలో గొలుసు దొంగిలించిన కొడుకునే నిందితుడిగా తేల్చారు. కేసు వివరాలు.. నిందితుడు దొంగతనాన్ని కప్పిపుచ్చుకోవడానికి గుర్తుతెలియని వ్యక్తులపై నింద మోపడానికి ప్రయత్నించాడు. మందమర్రి రైల్వే స్టేషన్ రోడ్‌లో నివసించే 76 ఏళ్ల విజయపురి పుల్లమ్మ అనారోగ్యంతో మంచాన పడి ఉన్నారు. మే 24 రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడని ఆమె మనవడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న మందమర్రి పోలీసులు, ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో సాంకేతిక, మానవ వనరుల సాయంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. బయటి వ్యక్తులు ఈ నేరం చేసి ఉండరని అనుమానించిన పోలీసులు, వృద్ధురాలి కొడుకైన 65 ఏళ్ల విజయపురి శంకరయ్య ప్రవర్తనపై దృష్టి సారించారు. పోలీసులు తమదైన శైలిలో కొడుకు శంకరయ్యను విచారించగా, శంకరయ్య తన నేరాన్ని అంగీకరించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తాను తల్లి మెడలోని బంగారు గొలుసును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగతనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడ్డారని నమ్మించే ప్రయత్నం చేశానని తెలిపాడు. నిందితుడి నుంచి చోరీ సొత్తయిన రెండు తులాల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ తెలిపారు.

ఈ కేసును చాకచక్యంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మహేష్, రాకేష్‌లను రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డిసిపి, బెల్లంపల్లి ఎసిపి ప్రత్యేకంగా అభినందించారు.

## ఏరియా డిజిఎం పర్సనల్‌కు ఐఎన్‌టియుసి స్వాగతం



**ప్రజాపక్షం/నస్పూర్ :**సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. అనిల్ కుమార్ గారికి ఐఎన్‌టియుసి యూనియన్ ఘనంగా స్వాగతం పలికింది. బుధవారం ఐఎన్‌టియుసి యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా అనిల్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి కార్మిక సంక్షేమంపై చర్చ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులు నూతన డిజిఎం అనిల్ కుమార్‌కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికుల సంక్షేమం, కార్మిక సమస్యల పరిష్కారం, ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంలో యూనియన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు అనిల్ కుమార్‌కు హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. నూతన డిజిఎం అనిల్ కుమార్ కూడా కార్మిక పక్షపాత దృక్పథంతో ఉంటామని, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ నాయకులు గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, మారేపల్లి బాబు, మెండి వెంకటి, ఏరియా నాయకులు ప్రసాద్, రాతు సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్లు, పూనెం రామకృష్ణ, సమ్మయ్య పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి కొత్త దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/హాజీపూర్ :**కొత్తగా వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఆసక్తిగల రైతులు ఈ నెల 20వ తేదీ, శుక్రవారం జూన్ 20 నాటికి సంబంధిత వ్యవసాయ అధికారిని కలిసి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసుపుస్తకం, డిజిటల్ సంతకం చేసిన పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ కాపీ, నింపిన దరఖాస్తు ఫారం సమర్పించాలని, ఇప్పటికే రైతుబంధు లేదా రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారి స్పష్టం చేశారు.

## ఇండ్ల నిర్మాణాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడి పరిశీలన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లి కార్జున్ హౌసింగ్ డిప్యూటీ ఎఇతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ ప నుల పురోగతి, నాణ్యతపై అధి కారు లతో ఆయన మాట్లాడారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యమవుతున్నందునా ఈ విషయాన్ని సంబందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నాయి.

## నిజాంసాగర్ నీరు విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరి సాగు నిమిత్తం బుధవారం నీటిపారుదల శాఖ అధికారులు ప్రధాన పంటకాలువ ద్వారా నీరు విడుదల చేశారు. ఈ మేరకు ప్రాజెక్టు నుండి 1220 క్యూసెక్కుల నీటిని అలీసాగర్‌కు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఏఈఈ శివకుమార్ పేర్కొన్నారు. ప్రజలు కాలువ తీరం వైపు వెళ్ళరాదని, నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు 17.802 టీఎంసీలు కాగా ప్రస్థుతం ప్రాజెక్టులో 6.058 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు.

## చేడ్వాయి కుమ్మరివాడ రోడ్డుకు తక్షణ మరమ్మతులకు వినతి



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:**మండలంలోని చేడ్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరివాడకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గత ఐదేళ్లుగా వర్షాలకు బాగా దెబ్బతిన్న ఈ సిసి రోడ్డు ప్రస్తుతం నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారవడంతో కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన ఈ రోడ్డు, కొంత ఎక్కువ వర్షపాతం వచ్చినప్పుడల్లా నెమ్మదిగా పాడైపోయి, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ప్రస్తుత ప్రత్యేక అధికారి పాలనలో గ్రామ పంచాయతీలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు దుస్థితిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైనా తమ వాడకు రోడ్డు మరమ్మతు /లు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కార్మికుల హక్కుల రక్షణకు ఉద్యమించాలి



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:ఈ నెల 21,22 న నిజామాబాదులో జరుగు టి.యు.సి.ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున టి.యు.సిఐ ఆధ్వర్యంలో బీడీ ప్యాక్టరీలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణకై ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో 44 చట్టాలను నాలుగు కోడ్స్ మార్చి యాజమాన్యాలకు అనుకూలమైన చట్టాలు చేయడం చాలా అన్యాయమైంది.హక్కుల రక్షణ కోసం ఉండాల తప్ప యాజమాన్య హక్కులు కాపాడే విధంగా చట్టాలు ఉన్నాయని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విదానాలను ఎండగట్టాలని బీడీపరిశ్రమ పై విధించిన 28 శాతం జిఎస్టీ తగ్గించాలని కోటప్పచట్టం పేరుతో బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసేటటువంటి చర్యలు మానుకోవాలని,బీడీ కార్మికుల కనీస పెన్షన్ 9000 అమలు చేయాలని కనీస వేతనాలు నెల 26 వేల రూపాయలు అమలు చేయాలని గ్రాట్యూటీ పిఎఫ్ చట్టాలను సవరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై చర్చించడానికి ఈనెల 21న నిజామాబాద్ నగరంలో టి.విసిఐ రాష్ట్ర వాసభలో నిర్వహిస్తున్నామని 22న జరుగు ప్రతినిధుల సభలో ఉద్యమాన్ని సమక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తామని ఈ సభలను విజయవంతం చేయడానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కార్మికులకు పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ కిషన్,పోశెట్టి,రాజేందర్,లక్ష్మణ్,రాజు,మురళి,నరసయ్య,గంగామణి లక్ష్మి విజయ,కమల,కవిత,అరుణ,శ్రీనివాస్ చిన్నయ్య ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



ప్రజాపక్షం/దిలావర్పూర్ :రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం రోజు కాల్వ గ్రామంలో శ్రీకారం చుట్టారు.సుమారు 20 మంది లబ్ధిదారులకు పట్టాలను అందించారు.ఇంటి నిర్మాణ పట్టాలు పొందిన లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాల్వ ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్,పంచాయతీ కార్యదర్శి కిరణ్,మాజీ సర్పంచ్ నర్సారెడ్డి,లక్ష్మ య్య శ్రీకాంత్ దమ్మ మహేష్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రయాణంలో పెరుగుతున్న ఆందోళన

### వరుస ప్రమాదాలతో ప్రశ్నార్థకమైన భద్రత




ప్రజాపక్షం/సిర్పూర్ టి :భారతీయ రైల్వేల భద్రతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన వరుస రైలు ప్రమాదాలు, లోపభూయిష్టమైన నిర్వహణ పట్ల ప్రజల నుండి, ప్రతిపక్షాల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ప్రయాణికుల భద్రతకు రైల్వే శాఖ తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, భద్రతా ప్రమాణాలను విస్మరిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొద్ది రోజులుగా మాకోడి రైల్వే స్టేషన్ నుండి సిర్పూర్ టౌన్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ మధ్య జరిగిన పలు ప్రమాదాలు ఈ విమర్శలకు మరింత ఆజ్యం పోశాయి. రైలు నుండి జారిపడి మరణించిన సంఘటనలు, రైలు ఢీకొని చనిపోయిన సంఘటనలలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం ప్రజల్లో భయాందోళనలను పెంచుతోంది. మానవ తప్పిదాలు వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామాలు రైల్వే భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తించాయి. భద్రతా చర్యల అమలులో జాప్యం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజలు కూడా రైల్వే ప్రయాణం పట్ల భయం వ్యక్తం చేస్తున్నారు. మా ప్రాణాలకు రక్షణ లేదా? అని పలువురు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శల నేపథ్యంలో, రైల్వే శాఖ ఉన్నతాధికారులు స్పందించి, భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడానికి, లోపాలను సరిదిద్దడానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి రైల్వే వ్యవస్థలో ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది. పటిష్టమైన కార్యాచరణ అవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

### జన్నారం ఎస్ఐ జి. అనూష



ప్రజాపక్షం/జన్నారం :జన్నారం మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులను జన్నారం ఎస్ఐ జి. అనూష ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా తదితర రికార్డులను పరిశీలించారు. డ్రైవర్, హెల్పర్ల వివరాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా, బస్సులో పాఠశాల కాంటాక్ట్ నంబర్, విండోలు, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ కిట్, ఐడి కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, బస్సులపై ఉన్న చలాన్‌లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ, పాఠశాల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని ఆమె అన్నారు. బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించినా, మద్యం సేవించి డ్రైవ్ చేసినా తమ దృష్టికి వస్తే, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవారి సొంతఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ ధ్యేయం..



ప్రజాపక్షం/ఖానాపూర్:పేదోడి సంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 86 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు.నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిదని,ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఖానాపూర్ పట్టణ అభివృద్ధి పరిచేందుకు కోట్ల రూపాయలను మంజూరు చేసి,ప్రతి వార్డులో నీటి సదుపాయం,రోడ్డు,డ్రైనేజీలను నిర్మించామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారని అన్నారు.ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు.బిఆర్ఎస్,బీజేపీ నాయుకులు ప్రజా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు. రాజురా సత్యం,ధోనికేని దయానద్,నిమ్మల రమేష్,అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ మార్కెట్ చైర్మన్‌గా జి.కళ్యాణ్ ..

ప్రజాపక్షం/బైంసా :కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటి పాలక వర్గ కమిటి నియమాకం ఎట్టకేలకు ఖరారైంది .ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సోమవారం వెలువడ్డప్పటికి బుధవారం వరకు గోప్యతగా ఉంచారు.కమిటి చైర్మన్‌తోపాటు పాలక వర్గ సభ్యులుగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వర్గీయులకే చోటు దక్కింది.ఇటీవల బైంసా,ముధోల్ ఆత్మ కమిటి చైర్మన్లు గా,కుభీర్ మార్కెట్ కమిటీ చైర్మన్,పాలక వర్గం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వర్గీయులకు అవకాశం లభించింది.గత నాలుగు రోజులుగా హైదరాబాద్ లోనే మకాం వేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తమ వర్గీయులకు కట్టబెట్టెందుకు నెలకొన్న అవాంతరాలు, అడ్డంకులను తొలగించుకొని ఖరారు.చేయించుకున్నారు. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పాలక వర్గాన్ని ఖరారు చేయించుకున్నట్టుగా సమాచారం.హడావుడిగా పూర్తయిన ప్రమాణ స్వీకారం కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం బుధవారం మధ్యాహ్నం హడావిడిగా చేపట్టారు.పాలక వర్గ సభ్యులచే కుభీర్ మార్కెట్ కమిటి కార్యదర్శి రాజేశ్వర్ ప్రమాణ స్వీకారం నిర్వహింపజేశారు.అధ్యక్షులుగా జి.కళ్యాణ్,వైస్ చైర్మన్‌గా ఎస్.కే హైమద్ ,సభ్యులుగా వెన్నెల సతీష్,గోనే జ్ఞానేశ్వర్,చర్ల విఠల్,ఆకుల వెంకటేష్,రాథోడ్ అరుణ్ కుమార్,గుర్రపుసత్తవ్వ,ప్రహ్లాద్,బెంద్రిసత్యనారాయణా, జిడ్డూ ఓంకార్,సర్దార్ రాజాసింగ్,అరుగుల విఠల్,బి .రమేష్‌లుకమిటిసభ్యులుగాప్రమాణస్వీకారం చేశారు.ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్,బీర్నంది,ఎర్వచింతల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఎఇ కయ్యూమ్ ఆయా గ్రామాల్లో లబ్దిదారుల ఇళ్ల నిర్మాణాలను కొలతలను తీశారు.లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను ఖచ్చితంగా 400600 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించుకుని,నాణ్య ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణంలో అనుమానాలుంటే ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు నమూనాను పరిశీలించాలని సూచించారు.లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలపంచాయతీ కార్యదర్శులు,ఇందిర మ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

ప్రజాపక్షం/బైంసా :బైంసా పట్టణంలోని ఆర్‌టిసి డిపో సమీపంలో గల సుద్దవాగు వంతెనపై రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు స్పాట్ లోనే చనిపోయారు.తానూరు మండలం బెల్ తరోడా గ్రామానికి చెందిన సాయినాథ్(34) అనే యువకుడు చనిపోయాడు.బైక్ పై వెళ్తుండగా,లారీ ఢీ కొట్టడంతోనే మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు.పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని విచారణ జరుపుతున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవశ్యం

### ఆర్‌బిఎస్‌కె సభ్యులు ..



ప్రజాపక్షం/నర్సాపూర్‌జి:అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యంపై నిరంతరం దృష్టి సారించాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) సభ్యులు సూచించారు.బుధవారం నర్సాపూర్ జి మండల కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆర్‌బీఎస్‌కే బృందం సందర్శించి,పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించింది.ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే సభ్యులు మాట్లాడుతూ,అంగన్‌వాడీ టీచర్లు పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం.అందించాలని,తద్వారా సకాలంలో వైద్య సహాయం అందించవచ్చని తెలిపారు.పిల్లల ఆరోగ్యం పట్ల అజాగ్రత్త తగదని,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పునాదులు వేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మతీన్,ఫార్మసిస్ట్ సిస్టర్ గౌతమి,రమా తదితరులు పాల్గొన్నారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అంగన్‌వాడీ కేంద్రాల కీలక పాత్ర పోషిస్తాయని,ఈ కేంద్రాల్లో మెరుగైన వాతావరణం కల్పించి,పిల్లల ఎదుగుదలకు దోహదపడాలని వారు పిలుపునిచ్చారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం/భీమ్‌గల్ :కప్పలవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ జి. మహేష్ పట్టుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం నందిగల్లీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో కప్పలవాగు నుండి బైపాస రోడ్డులో ఇసుక లోడ్తో వస్తున్న రెండు ట్రాక్టర్లను తనిఖీ చేయగా ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండటం తో వేముల అన్వేష్,దేవేంధర్‌కు చెందిన ట్రా క్టర్లను స్టేషన్‌కు తరలించి డైవర్,ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

# నిర్మల్ స్వప్న ఆస్పత్రిలో ఇద్దరికి పునర్జన్మ,కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :ఒకప్పుడు తలకు గాయమైతే నిజామాబాద్‌కో లేదా హైదరాబాద్‌కో పరుగులెత్తాల్సిన దుస్థితి,సరైన సమయంలో చికిత్స అందక దారి మధ్యలోనే ఎంతోమంది ప్రాణాలు కోల్పోయే వారు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.నిర్మల్‌లోనే అత్యాధునిక న్యూరో ఆపరేషన్లు అందుబాటులోకి రావడంతో ఎంతోమంది ప్రాణాలు నిలుస్తున్నాయి.నిర్మల్‌లోని స్వప్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో న్యూరో సర్జన సచిన్‌బాబు,జనరల సర్జన్ నాళం శశికాంత్‌ల పర్యవేక్షణలో అత్యవసర న్యూరో సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయి.ఇటీవల అత్యవసర వైద్య చికిత్సలు అందించి,మరో ఇద్దరు బాధితుల ప్రాణాలను కాపాడారు.బిక్కు నాయక్‌కు పునర్జన్మ నేరడిగొండ మండలం బోరిగాం గ్రామానికి చెందిన 60 ఏళ్ల బిక్కు నాయక్‌కు ఇటీవల ప్రమాదవశాత్తు తలకు తీవ్ర గాయాలై స్పృహ కోల్పోయారు.పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు వెంటనే స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు.డాక్టర్ సచిన్ బాబు (న్యూరో సర్జన్),డాక్టర్ శశికాంత్ (ఎమ్ఎస్ సర్జన్)



ఆయనను పరీక్షించి,మెదడుకు సీటీ స్కాన్ తీయించారు.మెదడులో రక్తం గడ్డకట్టిందని (బ్లడ్ క్లాట్) నిర్ధారించారు.కుటుంబ సభ్యుల అనుమతితో న్యూరో సర్జన్ సచిన్ బాబు అత్యవసర ఆపరేషన్ చేసి,బిక్కు నాయక్,ప్రాణాలను కాపాడారు.కారు ప్రమాదంలో రాజశేఖర్‌కు కొత్త జీవితం సోనాలా మండలం బజార్ హత్నూర్ గ్రామానికి చెందిన 26 ఏళ్ల రాజశేఖర్‌కు ఇటీవల కారు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఆయనను కూడా స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువాచ్చరు.డాక్టర్ సచిన్‌బాబు,బిరదర్(న్యూరో సర్జన్),డాక్టర్ శశికాంత్(ఎమ్ఎస్ సర్జన్)పరీక్షలు నిర్వహించారు.సీటీ స్కాన్ నివేదిక ప్రకారం మెదడులో ఎముక విరగడంతో పాటు మెదడుకు డ్యామేజ్ అయ్యిందని గుర్తించారు.వెంటనే అత్యవసర ఆపరేషన్ చేయాలని సూచించారు.కుటుంబ సభ్యులు అంగీకరించడంతో సచిన బాబు,అత్యవసర న్యూరో సర్జరీ చేసి రాజశేఖర్ ప్రాణాలను నిలిపారు.అత్యంత విషమ పరిస్థితులలో ఉన్న ఈ ఇద్దరినీ స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ఆపరేషన్లు చేసి కాపాడిన న్యూరో సర్జన్,జనరల్ సర్జన్లకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.తమ వద్ద ఆరోగ్యశ్రీతో పాటు వివిధ రకాల హెల్త్ స్కీములు అందుబాటులో ఉన్నాయని,తక్కువ ఖర్చుతోనే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నిర్మల్‌లోనే అందిస్తున్నామని డాక్టర్ శశికాంత్ పేర్కొన్నారు.తమ వద్ద న్యూరో సర్జరీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని,అత్యవసర వైద్య సేవలను సైతం అందిస్తున్నామని వివరించారు.నిర్మల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

ప్రజాపక్షం/చిగురుమామిడి:రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం 2025ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుందని, భూ సమస్యలున్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో తహసీల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్‌లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు భూ సమస్యలు ఉన్న రైతులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను రెండు నెలల్లో విచారణ చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు నిరంతరం పనిచేయాలని సూచించారు. రామంచ గ్రామంలో 154 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మాష్టిన్ కాలనీలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అడిషనల్ కలెక్టర్ ముందు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆర్‌ఐలు అరుణ్, తార, రైతులు, వంటకాల సంపత్ రెడ్డి, సిద్దంకి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపి వైద్యుడిపై దాడి కుట్రలో భాగమే

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :16న జిల్లా కేంద్రంలోని తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా చేపట్టిన పిఎంపి, ఆర్‌ఎంపి వైద్యుల ర్యాలీలో మహిళలు చేసిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని బోధన్ ఆర్‌ఎంపీ, పిఎంపిల అధ్యక్షులు రాజాగోపాల్‌చారి ఆరోపించారు. బుధవారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీలో జరిగిన సంఘటనకు తమకు ఆందోళన కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జిఓ ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశామని, గ్రామీణ ప్రాంతాలలో ఆర్‌ఎంపి, పిఎంపిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసోసియేషన్లు వివిధ సంఘాలు అని తేడా లేకుండా నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్, డిచ్‌పల్లి, భీమ్‌గల్, బాల్కొండ వివిధ మండలాలు గ్రామాలలో నుంచి వచ్చిన గ్రామీణ వైద్యుల ఐక్యతను చూసి ఓర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొన్ని సంఘాల నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం కొందరు మహిళలను రెచ్చగొట్టి తమపైకి ఉసిగొల్పారని ఆరోపించారు. మండల కేంద్రంలో పిఎంపి వైద్యులుగా కొనసాగుతున్న అశోక్‌పై మహిళ దాడి చేయడం హేయమైన చర్య అని తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తామంతా డాక్టర్ అశోక్‌కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ వైద్యులపై దాడులు కొనసాగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరామని వారు తెలిపారు. సమావేశంలో బోధన్ ఆర్‌ఎంపీ, పిఎంపిల అధ్యక్షులు రాజా గోపాల్‌చారి, ఆర్మూర్ కార్యదర్శి శ్రీనివాస్, చందు, మోహన్ పాల్గొన్నారు.

## సర్వీసు రోడ్లతో రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం ప్రాంతంలోని రాజీవ్ రహదారిపై సర్వీసు రోడ్లు లేకపోవడం వలన నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే త్వరితగతిన సర్వీసు రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఎన్‌టిపిసి పట్టణ ప్రాంతంలో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ప్రజలు, వాహనదారులతో మాట్లాడారు. నగరపాలక, ఆర్ అండ్ బి శాఖ, ట్రాఫిక్ పోలీసు అధికారులతో సర్వీసు రోడ్ల ప్రాంతాన్ని నడుచుకుంటూ పరిశీలించారు.



రోడ్లపై, పక్కన అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను వెంటనే తొలగించాలన్నారు. రోడ్డు భద్రతకై పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సర్వీసు రోడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

# మాదక ద్రవ్యాలు విషంతో సమానం...

వాటికి దూరంగా ఉందాం...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివిఎన్ భరతలక్ష్మి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :మాదకద్రవ్యాలు విషంతో సమానమని వాటికి దూరంగా ఉందాము, అంతేకాకుండా మనకు తెలిసిన వారిని దూరంగా ఉంచుదామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివిఎన్ భరతలక్ష్మి అన్నారు. బుధవారం కోర్టు సముదాయంలోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్లో డిఎల్ఎస్ఏ సెక్రెటరీ ఉదయ భాస్కర్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని జూన్ 26 న అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు అవగాహన కల్పించడం




కోసం అదనపు జిల్లా పోలీసు కమిషనర్ బసవారెడ్డితో కలిసి గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ (ఎన్ఎంబిఏ) నషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నల్సా ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించాలని, దీనికి జిల్లా పోలీసు సహకారం ఎంతో ఉందన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనుషులను అది కుంగదీస్తుందని, చివరకు మనిషిని తుదముట్టిస్తుందన్నారు. కావున మాదక ద్రవ్యాల జోలికి యువత పోకూడదని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడ్డ మనిషికి సంఘంలోను, కుటుంబంలోను విలువ లేకుండా ఉంటుందని, కనుక తల్లిదండ్రులు తమ పిల్లలపై ఇలాంటి ప్రభావం పడకుండా వారిని ఒక కంట కనిపెడుతు ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు జిల్లాలో డి అడిక్షన్ సెంటర్లు ఉన్నాయని వీటి సహకారంతో పూర్తి నయం కావచ్చున్నారు. ఈనెల 14 నుండి నగరంలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో, మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, తదితర విషయాలను అవగాహన పరుస్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేవిధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టుగా అదనపు పోలీసు కమిషనర్ బస్వారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ పరిపాలనాధికారి శైలజ, బార్ అసోసియేషన్ సెక్రెటరీ మాణిక్‌రాజ్, శ్రావణ్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన రూరల్ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులైన అనసూయ సీతక్కను హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించినట్లు తెలిపారు. అనంతరం రూరల్ నియోజకవర్గం, జిల్లా గురించి పార్టీ బలోపేతం,ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథ కాల పై ఇన్‌చార్జి మంత్రి అనసూయ సీతక్కతో చర్చించినట్లు తెలిపారు.

## ప్రసూతి టేబుల్ వితరణ

ప్రజాపక్షం/నందిపేట్ :నందిపేట్ మండల కేంద్రంలోనిసిద్ధి వినాయక ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ నగేష్ ప్రసూతి కాన్పుల టేబుల్‌ను బుదవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వితరణ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేయడానికి ఇబ్బందిగా ఉండడంతో డాక్టర్ నగేష్ టేబుల్‌ను డాక్టర్ ప్రవీణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, భాస్కర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి కెనాల్‌లో దూకిన యువకుడు

ప్రజాపక్షం/హుజూరాబాద్:భార్యతో గొడవ పడి హుజూరాబాద్ పట్టణంలోని కెనాల్‌లో యువకుడు దూకిన సంఘటన బుధ వారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బంధువు లు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన శివరాత్రి సైదులు(26) భార్యతో గొడవ పడ్డాడు. గత కొంత కాలంగా స్థానికంగా బావులు తవ్వకాల్లో పని చేస్తున్నారు. ఈ క్రమంలో భార్య సోదరుడు వచ్చి బెదిరించడంతో సైదులు కోపోద్రుక్తుడై సమీపంలోని కెనాల్‌లో దూకాడు. సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. కెనాల్‌లో దూకి అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని స్థానికుల సహాయంతో బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితునికి తీవ్రగాయాలు అయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతు భరోసా నిధుల జమతో రైతుల కళ్లల్లో ఆనందం

దేవస్థాన చైర్మన్ ఇంగిలె రామారావు

ప్రజాపక్షం/ఇల్లందకుంట:రైతు భరోసా నిధులు జమ కావడంతో రైతుల కళ్లల్లో ఆనందం వ్యక్తమవుతుందని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత మూడు రోజుల నుంచి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్లలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు.గత ప్రభుత్వం పంట బీమా నిర్వీ ర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పొందడానికి దరఖాస్తు చేసుకోని రైతులు ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పట్టా పాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, మొబైల్ నెంబర్‌తో వ్యవసాయశాఖ ఏఇఓలకు అందజేయాలన్నారు.

## పెండ్యాల వయోవృద్ధులు పెన్షనర్ల సన్మానం

ప్రజాపక్షం/పెండ్యాల:రక్తదాతలను ప్రోత్సహించి, సేకరించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న విశ్రాంత తహసీల్దార్ కేశవరెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నగరంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా కేశవరెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.